తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

ఆదివారం
26 జనవరి 2025

పేజీలు : 08




# ఎవడబ్బ సొమ్మని తవ్వేస్తున్నారు?



## ఆదిలాబాద్ జిల్లాలో మొరం అక్రమ తవ్వకాలు

- **మాయం అవుతున్న ప్రకృతి సంపద**
- **చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు?**

**అదిలాబాద్ ప్రతినిధి (జనం సాక్షి) :** ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మొరం భకాసురులు కొంత మంది ప్రజా ప్రతినిధుల అండ దండలతో ప్రభుత్వ భూముల్లో మొరం అక్రమ తవ్వకాలను ఎటువంటి పర్మిషన్లు లేక పోయినప్పటికీ విచ్చలవిడిగా తమ దందా లను కొనసాగిస్తున్నారు. అందరి సంపద ఐన ప్రకృతిని, ఎత్తయిన గుట్టలను, సమాంతరంగా ఉన్న గట్టి నేలలను దేన్నీ వదలకుండా ఇష్టానుసారంగా మొరంను తవ్వేస్తూ నేల మట్టం చేస్తున్నారు. దర్జాగా మొరం భకాసురులు కోట్లకు పడగ లెత్తుతున్నారు. ఫలితంగా విలువైన గుట్టలు, ప్రకృతి సంపద మనుషులకు కనబడకుండా మాయం అవుతున్నాయి. అడవుల్లో ఉండే భూములను లోతుగా తవ్వేస్తుండడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. అప్పుడప్పుడు వన్య ప్రాణులు ఆ గుంతలలో పడి ప్రాణాలను కోల్పోతున్నాయి. రోజుల తరబడి భారీ క్రేన్ల సహాయంతో ఇరవై నాలుగు గంటలు ఎవరికి భయపడకుండా యదేచ్ఛగా మొరం నిలువలను తవ్వేస్తు లారీల్లో తరలిస్తూ ఇటూ ప్రభుత్వానికి, అటూ అధికారులకు మిగతా 2లో..

# సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం



- **అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు ప్రతినిధి, జనవరి 25, (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన మిగతా 2లో..




# టాస్క్ శిక్షణ కేంద్రం ఏర్పాటు గొప్ప వరం

- **మంత్రి సీతక్క**

**ములుగు ప్రతినిధి, జనవరి 25 (జనంసాక్షి) :** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ప్రతిభ పరిజ్ఞానం అభివృద్ధి చేసుకోవడానికి జిల్లాలో టాస్క్ సెంటర్ ఏర్పాటు చేయడం గొప్ప వరంగా ఉందని, కష్టంలో వచ్చిన విజయం జీవితాంతం సంతోషాన్నిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ప్రతిభ, పరిజ్ఞానం పెంపొందించుకోవడం కోసం ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ను కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ టాస్క్ సెంటర్ ఏర్పాటు చేయడం వలన మారుమూల ప్రాంతాలలోని యువతి, యువకులకు ఎంతగానో దోహదపడుతుందని, ప్రతిభా పరిజ్ఞానం లేకపోతే ఉన్నత చదువులు చదివిన లాభం ఉండదని అన్నారు. శిక్షణ పొందే క్రమంలో కొంత కష్టంగా ఉన్నప్పటికీ శిక్షణ పొందిన వారు ఉద్యోగ అవకాశాలు పొందుతారని, కష్టపడి చదివిన వారేకే విజయం దరి చేరుతుందని అన్నారు. నేటి కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం అనేది మామూలుగా మారిపోయిందని, ఐటీ రంగం పోయి ఆర్టిఫిషియల్ ఇంటిలెన్స్ యుగం వచ్చిందని అన్నారు. ప్రతి ఒక్కరికి కమ్యూనికేషన్ స్కిల్ కచ్చితంగా ఉండాలని, ఎలాంటి అవకాశాలు వచ్చిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మానవుడు సంఘజీవి అని కొందరు ఒంటరిగా ఉండడానికి ఇష్టపడతారని అన్నారు. మిగతా 2లో..

# ఆధార్ కష్టాలు తీరేదెన్నడు?

- **పెద్ద మండలంలో ఆచూకీ లేని ఆధార్ సేవలు**
- **సెంటర్ పై దృష్టి పెట్టని ఎమ్మార్వో తీరుపై ప్రజల ఆగ్రహం**
- **కలెక్టర్ స్పందించి సెంటర్ పునః ప్రారంభించాలని వేడుకోలు**




**రేగొండ,జనవరి 25 (జనం సాక్షి):** జిల్లాలో పెద్దమండలమైన ఉమ్మడి రేగొండలో ఆధార్ కేంద్రం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.ప్రజల సౌకర్యార్థం నూతన జిల్లా జయశంకర్ భూపాలపల్లి రూపకల్పన జరగగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు.అధికారుల నిర్లక్ష్యం మూలాన, సెంటర్ నిర్వాహకుల అసమర్థత వల్ల కొంత కాలానికే ఆధార్ సేవలు కుంటుపడ్డాయి.ప్రస్తుత మానవ జీవిత కార్యకలాపాలలో ఆధార్ అనుసంధానం పరిపాటి కాగా వీరికి ఆధార్ లో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే పక్క నియోజక వర్గమైన పరకాలకు,హన్మకొండకు పరుగులు తెయ్యాల్సి వస్తుంది.2011 జనాభా లెక్కల ప్రకారం మండలంలో దాదాపు అరవై వేల జనాభా ఉన్నారు.వీరికి ఆధార్ లో ఏ సమస్య తలెత్తినా పనులన్నీ పక్కకు పెట్టి కాలం వృదా చెయ్యాల్సిన తీరు గోసరించింది. అదే అధికారులు,ప్రజా పాలకులు మొద్దు నిద్ర వీడి ఎమ్మార్వో కార్యాలయంలోని ఆధార్ కేంద్రాన్ని పునః ప్రారంభించగలిగితే ప్రజలు తేలికగా ఆధార్ సేవలు వినియోగించుకోగలగుతారని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా ఎమ్మార్వో స్పందించి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆధార్ సెంటర్ పునః ప్రారంభిస్తారా లేదా అన్నది చూడాలి మరి... మిగతా 2లో..

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

● 2 రన్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ గౌష్ ఆలం శనివారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు హైడ్రోజెన్ స్కై బెలూన్ ను ఆవిష్కరించారు. అంతకుముందు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి ఆర్టిఏ కార్యాలయం వరకు రెండు కిలోమీటర్ల పరుగును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొని 2కే రన్ ను ప్రారంభించారు. స్వయంగా జిల్లా ఎస్పీ రెండు కిలోమీటర్ల పరుగులో పాల్గొని యువతను ఉత్సాహపరిచి పరుగును విజయవంతం చేశారు. మొదటగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, వాహనం నడిపే క్రమంలో సీట్ బెల్ట్ ధరించాలని. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తెలియజేశారు. ప్రమాదాలు ఎక్కువ శాతం ప్రజల నిర్లక్ష్యం తోటే జరుగుతాయని వాటిని తగ్గించే క్రమంలో ప్రతి ఒక్కరు కృషిచేయాలని తెలిపారు. జిల్లా పోలీసు వ్యవస్థ రవాణా వ్యవస్థ వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తుందని తెలిపారు. చివరగా రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ పాల్గొని యువత కు ప్రశంసా పత్రాలను అవార్డులను బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఎంవిఐలు కే రవీందర్, ప్రదీప్ గౌడ్, అశ్వంత్ కుమార్, ఏ ఎం వి ఐ లు విద్యాధర రెడ్డి, ప్రత్యూష, హరేంద్ర కుమార్, వినయ్, సిఐలు సునీల్ కుమార్, కరుణాకర్, ప్రణయ్




కుమార్, డి సాయినాథ్, కే పనధర్ ఎస్సైలు పోలీసు శాఖ రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చివరి సర్వసభ్య సమావేశంలో రభస

● సమావేశానికి హాజరైన బిజెఎల్పీ నేత యేలేటి

**నిర్మల్ బ్యూరో, జనవరి25 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన పాలకవర్గ చిట్టచివరి సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్, కౌన్సిలర్లు ఎమ్మెల్యే కి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సమావేశంలో ప్రవేశ పెట్టిన పలు ఏజెండా లో పై చర్చించారు. ముఖ్యంగా నిర్మల్ పట్టణ మాస్టర్ ప్లాన్, తో పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా బీజేపీ ఫ్లోర్ లీడర్ అయ్యన్నగారి రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఐదేళ్ల పాలనలో పట్టణ అభివృద్ధి జరగలేదని అవినీతి జరిగిందని రాజేందర్ ఆరోపించగా వెంటనే చైర్మన్ జోక్యం చేసుకొని జరిగిన అభివృద్ధి ని తెలిపారు. నూతన మాస్టర్ ప్లాన్ రద్దు కొరకు శాసనసభ్యుడు మహేశ్వరెడ్డి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి అమలుకాకుండా నిలువరించాగలిగామని రాజేందర్ అన్నారు. అనంతరం మాస్టర్ ప్లాన్ లో ప్రజల నుండి వచ్చిన కొన్ని అబ్యఅంతరాలను తొలగించి ప్రభుత్వానికి పంపుతామని ఎం ఎల్ ఏ మహేశ్వరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ ఖమర్ అహ్మద్, డి. ఈ హరిభువన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు .

## క్రీడల బలోపేతానికి కృషి



**బోథ్ జనవరి 25(జనంసాక్షి) :** హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర క్రీడ పాధికరిత సంస్థ కార్యాలయంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి ను ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ శనివారం కలిసి పలు క్రీడ సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. యువతకు క్రీడనైపుణ్యం పెంపొందించాలని, పలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు. అలాగే అదిలాబాద్ జిల్లాలో నెలకొన్న క్రీడ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## ఎవడబ్బ సొమ్మని తవ్వేస్తున్నారు?

ఈ మొరం భకాసురులు సవాల్ విసురుతున్నారు. అడిగేవారు లేరు కదా అని ఇంకా విచ్చల విడిగా తమ పని కానిచ్చేస్తు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతు వస్తున్నారు. గత పది సంవత్సరాల కాలం నుంచి తవ్వకాలు ఇంకా ఎక్కువగానే జరుగుతుండడం గమనార్హం. అక్రమ తవ్వకాలు ఇంతగా జరుగుతున్నప్పటికీ సంబంధిత అదికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం. ఎవడబ్బ సొమ్మని కొందరు బడా బాబులు ప్రకృతి సంపదలో ఈ అక్రమ మొరం తవ్వకాలు చేపడుతున్నారు. ప్రకృతి సంపదను దోచుకుంటున్న మొరం భకాసురులపై ఇకనైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి కొరడా ఝులిపించాల్సిన అవసరం ఎంతైన ఉంది. లేకుంటే భవిష్యత్తులో అడవులన్ని చెట్లు లేక మొరం తవ్వకాలతో పెద్ద పెద్ద బొయ్యారాలు ఏర్పడే అవకాశం ఉంది.

**పది సంవత్సరాల నుంచి మరింత దోపిడీ..**

గతంలో ఎన్నడూ లేని విధంగా గత పది సంవత్సరాల క్రితం జిల్లాలో ఎటు చూసినా మొరం అక్రమ తవ్వకాలు మొదలయ్యాయి. ఈ దందాను అడ్డుకునే నాథుడే కరువయ్యాడు. రోజుకు వేల కొద్ది టిప్పర్లలో తరలిస్తూ ప్రకృతిని కొల్లగొట్టారు. మొరం భకాసురులు చేస్తున్న ఈ అక్రమ తవ్వకాలపై అడ్డూ అదుపు లేకుండా పోయింది. పల్లెల్లో శివారు ప్రాంతాలన్నీ మొరం అక్రమ తవ్వకాలతో కూడిన చెరువుల మాదిరిగా పెద్దలొందలు ఏర్పడి దర్శనం ఇస్తున్నాయి. జిల్లాలోని బోథ్, తలమడుగు, తామ్సి, నేరడీగొండ, భీంపూర్ బేలా, జైనత్, అదిలాబాద్ మండలం లోని పలు ప్రాంతాలు, ఇచ్చోడ, వంటి ఏరియాలలో తవ్వకాలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ తవ్వకాల వల్ల భవిష్యత్తులో పెను ప్రమాదం పొంచి ఉందని వెంటనే ఈ తవ్వకాలను నిరోధించాలని కొంత మంది అభిప్రాయ పడుతున్నారు.

## ఆధార్ కష్టాలు తీరేదెన్నడు?

**ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి : గాలిఫ్, చెన్నాపురం గ్రామస్తుడు**



పెద్ద మండలంలో ఆధార్ కేంద్రం లేకపోవడం విడ్డూరం. ఇందుకు కారణం అధికారుల నిర్లక్ష్యమే. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలి.

**ఎమ్మార్వో చొరవ చూపాలి : సంతోష్ ,రేపాక గ్రామస్తుడు**



ఆధార్ లో ఏ చిన్న సమస్యకైనా పరకాల, హన్మకొండకు పోతానం. అదే రేగొండలో ఉంటే సమయం వృదా కాదు. ఎమ్మార్వో చొరవ చూపి సమస్య పరిష్కరించాలి.

**కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం : శ్వేతా రావు,రేగొండ ఎమ్మార్వో**



ఆధార్ కేంద్రం సమస్య వాస్తవమే. పాత సెంటర్ నిర్వాహకులకు పలుమార్లు చెప్పాం స్పందించడం లేదు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నూతన ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి



**సిర్పూర్ టి జనవరి 26 (జనం సాక్షి) :** సిర్పూర్ టి మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటుని 18 ఏళ్లు నిండిన ప్రతి దేశ పౌరుడు ఆ హక్కును వినియోగించుకోవాలని తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. 18 ఏళ్ళు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు తహసిల్దార్ బక్కయ్య, ఎంపీడీవో సత్యనారాయణ, మండల విద్య అధికారి వేణుగోపాల్, మాజీ వార్డు సభ్యులు ఇఫ్ఫాత్, హుస్సేన్ విద్యార్థులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాల అమలుకు

## నేడు అట్టహాసంగా శ్రీకారం

కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### టాస్క్ శిక్షణ కేంద్రం

## ఏర్పాటు గొప్ప వరం

దేశంలో ఇతర దేశాలలో ఇక్కడ పని చేసిన పరిజ్ఞానం అనేది ముఖ్యమని, మారుతున్న పరిస్థితులను తట్టుకునే విధంగా ఎదగాలని అన్నారు. యువతి యువకులు తల్లిదండ్రులకు భారం కాకుండా ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని, శిక్షణలో పొందిన ప్రతిభ, పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు ప్రస్తుత సమయంలో ప్రజలకు అవసరము కానున్న విద్యను అభ్యసించాలని, ప్రతిభ పరిజ్ఞానంతో ఏదైనా సాధించవచ్చు అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుండి కష్టపడి చదివిన పరిస్థితులను యువతకు వివరించారు. ఒక కుటుంబం బాగుపడాలంటే ఒకరికి ఉద్యోగం ఉండాలని, ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగమైన వచ్చిన అవకాశాన్ని వదల వద్దని సూచించారు. ఇటీవల జిల్లాలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 1200 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ సిన్హా, సీఈఓ టాస్క్, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, సిఓఓ టాస్క్, ఇ సవీన్‌రెడ్డి, రీజినల్ సెంటర్ హెడ్, ఎం సుధీర్, క్లస్టర్ మేనేజర్, ఎం రామకృష్ణ, రిలేషన్ షిప్ మేనేజర్, కె మురళీకృష్ణ, సెంటర్ మేనేజర్, సంబంధిత అధికారులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సౌకర్యార్థం మైక్ సెట్ విరాళం



**సారంగాపూర్ జనవరి 25 (జనం సాక్షి) :** సారంగాపూర్ మండలంలో జాం గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులకు సౌకర్యార్థం 15 వేల విలువైన మైక్ సెట్ (సౌండ్ సిస్టమ్)ను శనివారం కౌట్ల బి గ్రామానికి చెందిన వ్యాపారి సాధు కరుణాకర్ రెడ్డి అందజేశారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అదనంగా, బ్యాండ్, విద్యార్థుల బహుమతుల కొరకు రూ. 10 వేల నగదును విరాళంగా అందజేశారు. ఈ సహాయం అందించినందుకు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కరిపే విలాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి వాహనం నడిపిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ ఈస్ట్, జనవరి 25 (జనంసాక్షి) :** రోడ్డు భద్రతా మాసంలో భాగంగా వరంగల్ జిల్లా పోచమ్మ మైదాన్ లో నిర్వహించిన రోడ్ సేఫ్టీ అవేర్ నెస్ ర్యాలీలో పాల్గొని, స్వయంగా ద్విచక్రవాహనాన్ని నడిపిన అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి సురేఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి

◆ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, జనవరి25,(జనంసాక్షి) :** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్డిఓ కార్యాలయం నుంచి ధర్మసాగర్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ఓటరు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదని తెలిపారు. విద్యార్థులందరూ తమకు ఓటు హక్కు వయసు రాగానే తమ పేర్లను నమోదు చేసుకొని తప్పకుండా ఓటు వేయాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం మరింత పెరగాలన్నారు. విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించి వారందరూ ఓటు వేసేలా చూడాలన్నారు. అధికారులు ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి అన్ని ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా కృషి చేయాలన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తూ విద్యార్థుల ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఈఓ పి.రామారావు, తాహసిల్దార్లు రాజు, సంతోష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బోథ్‌లో జాతీయ ఓటరు దినోత్సవం



**బోడ్, జనవరి 25(జనంసాక్షి) :**జాతీయ ఓటర్ దినోత్సవం బోథ్ మండల కేంద్రంలోని శనివారం ఘనంగా నిర్వహించారు.స్థానిక వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి ఓటు ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ప్రోగ్రాం అధికారి బొనగిరి కార్తీక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరు దానిని వినియోగించుకోవాలని సూచించారు.అలాగే నాగభూషణం పాఠశాలలో విద్యార్థులు ముగ్గులు వేసి ఓటు ప్రత్యేకతను చాటారు. ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్ ఓటు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ముత్యం, సతీష్,మహేష్,హరీష్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటు హక్కు దినోత్సవంపై అవగాహన




**సారంగాపూర్, డిసెంబర్ 25 (జనంసాక్షి) :**నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని వివేకానందహై స్కూల్‌లో జాతీయ ఓటుహక్కు దినోత్సవాన్ని శనివారం ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ర్యాలీలో "ఓటు మీ హక్కు దేశం మీ భవిష్యత్" వంటి నినాదాలు అందరిలో చైతన్యం నింపాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ లిఖిత, ప్రధానోపాధ్యాయురాలు విమల, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థులకు ఓటు హక్కు గురించి సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా ఓటు హక్కు గురించి అవగాహన పెంచడమే కాకుండా, పౌరులుగా తమ బాధ్యతను గుర్తించాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు.

# సారాయి మైకంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య

**బోథ్, జనవరి 25(జనంసాక్షి):**మండలంలోని నీగిని గ్రామానికి చెందిన ఒకరు సారాయి మైకంలో పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిగిని గ్రామానికి చెందిన రాథోడ్ అర్జున్(37) ఇంట్లో ఎవరూ లేని సమయంలో మురుగుల మందు తాగాడు.గమనించిన పక్కింటి వ్యక్తి వెంటనే తన భార్య అన్నకు ఫోన్ ద్వారా మృతిచెందినట్లు తెలిపాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

# హై స్కూల్‌కు మైక్ సెట్ బహుకరణ




**బోడ్, జనవరి 25(జనంసాక్షి) :**మండలంలోని కనుగుట్ట జిల్లా పరిషత్ పాఠశాలలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గడ్డల నారాయణ శనివారం 15 వేలు విలువ గల మైక్ సెట్‌ను పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పోశెట్టి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం ఆనందకరమైన విషయం అని తెలిపారు.అలాగే విడిసి తరఫున 3 వేలు, మున్నూరు కాపు సంఘం తరఫున 3 వేలు పాఠశాల అభివృద్ధికి అందజేశారు.కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాధికారి ఇదాపు పోశెట్టి,పసుల చంటి, విడిసి అధ్యక్షులు రవీందర్, వెంకటరమణ,శంషుద్దీన్, ప్రధాన ఉపాద్యాయులు జాదవ్ మహేందర్,ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓటరు దినోత్సవ వేడుకలు



**దస్తూరాబాద్, జనవరి 25 (జనంసాక్షి):**మండల కేంద్రంలో 15వ ఓటరు దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించామని తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్ తెలిపారు. ఈ వేడుకను పురస్కరించుకొని ప్రధాన వీధుల గుండ ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్, డీటీ యాదవ రావ్, ఎంఈఓ గంగాధర్, ఆర్ఐ గంగన్న, ఉపధ్యాయులు,అంగన్వాడీ సిబ్బంది, నాయకులు శివన్న తదితరులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి వ్యక్తి కాలు నుజ్జు నుజ్జు

అదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి).25 కదులుతున్న రైలులో పరుగెత్తుకుంటూ వస్తూ ఎక్కేందుకు ప్రయత్నించిన వ్యక్తి అనుకోకుండా రైలు చక్రాల కింద పడిపోవడంతో అతని కుడి కాలుపై నుంచి రైలు చక్రాలు వెళ్లడంతో వ్యక్తి కాలు నుజ్జు నుజ్జు ఐన సంఘటన శనివారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో ఉదయం చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం అదిలాబాద్ జిల్లా కేంద్రం నుంచి నాందేడ్ కు ప్రతీరోజూ వెళ్ళే ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్ రైలు ఉదయం అదిలాబాద్ స్టేషన్ నుంచి నాందేడ్‌కు బయలు దేరుతుండగ ఖుర్షీద్ నగర్‌కు చెందిన సయ్యద్ అలీం అనే వ్యక్తి కదులుతున్నట్రెయిన్ లో ఎక్కేందుకు పరుగున వెళ్తు బోగీలో ఎక్కే క్రమంలో అనుకోకుండా రైలు చక్రాల కింద పడిపోవడం జరిగింది. దీంతో అతని కుడి కాలు మడిమె భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది. వెంటనే అతన్ని బయటకు తీసి చికిత్స నిమిత్తం 108లో రిమ్స్‌కు తరలించారు.

# చర్లపల్లిలో ఘనంగా ఓటరు దినోత్సవం




**నడికూడ, జనవరి 25 (జనంసాక్షి):**మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రధానోపాధ్యా యులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నడికుడ మండల డిప్యూటీ తాసిల్దార్ రావులపల్లి సత్యనారాయణ,మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు ప్లకార్ట్స్ పట్టుకొని నినాదాలు చేస్తూ గ్రామంలో తిరుగుతూ గ్రామస్తులను, యువతి, యువకులను చైతన్య పరిచారు. గ్రామ కూడలిలో బిఎల్ఓ భీముడి లక్ష్మి,అధికారుల చేత విద్యార్థుల చేత, ఉపాధ్యాయుల చేత,గ్రామస్తుల చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి ,యువకులు తప్పకుండా ఓటు నమోదు చేసుకుని హక్కును వినియోగించుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు వేయాలని ఓటు శాతాన్ని పెంచాలని ఓటర్లను కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చసుదర్శన్ మాట్లాడుతూ నేను తప్పకుండా ఓటు వేస్తాను అనే నినాదంతో యువత ముందుకు రావాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటిదని, ప్రజాస్వామ్య విజయానికి తొలిమెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రావులపల్లి సత్యనారాయణ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజు కుమార్, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప క్రీడాదుస్తులు బూట్లు నోట్ బుక్స్ పంపిణీ



**చెన్నారావుపేట, జనవరి 25(జనంసాక్షి):** మండలంలోని లింగాపురం గ్రామ ప్రముఖులు కార్తికేయ ఇండస్ట్రీస్ యజమానులు విభూతి శివకు మార్, విభూతి సోమశేఖర్‌లు తమకు బాల్యంలో విజ్ఞానాన్ని అందించి న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాపురం పాఠశాలలోని విద్యార్థులకు ఒక జత ఏకరూప క్రీడా దుస్తులు (స్పోర్ట్స్ యూనిఫాం), ఒక జత బూట్లు, నోట్ బుక్స్‌ను ఉచితంగా అందజేశారు. దాదాపుగా రూ. 45 వేల విలువ చేసే ఏకరూప క్రీడా దుస్తులు (స్పోర్ట్స్ యూనిఫాం), ఒక జత బూట్లు, నోట్ బుక్స్‌ను రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ తరపున విద్యా ర్థులకు గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా శనివారం అంద జేశారు.పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జయశ్రీ అధ్యక్షతన రోటరీ క్లబ్ నర్సంపేట వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సమావేశానికి రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి, అసిస్టెంట్ గవర్నర్ గార్లపాటి శ్రీనివాస్, తెలంగాణ ప్రాంతీయ కార్యదర్శి తోట వైద్యనాథ్, నర్సంపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు యుగేం దర్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులకు దుస్తులు, బూట్లు, నోట్ బుక్స్‌ను అందజేశారు. ఈ సంవత్సరం రిపబ్లిక్ డే రోజు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాల మాదిరిగా స్పోర్ట్స్ యూని ఫాంలో కనిపించబోతున్నారని సమావేశానికి హాజరైన గ్రామస్తులు సంతోషం వెలిబుచ్చారు. ఈ వితరణ సమావేశంలో రోటరీ క్లబ్ నర్సం పేట బాధ్యులు ఇరుకు కోటేశ్వరరావు , రంజిత్ , రాహుల్ , రాజశేఖర్, గోపు జయపాల్ రెడ్డి, లింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, ఉపాధ్యాయులు ఇంద్ర కర్నాకర్ రెడ్డి, పద్మ, రమణయ్య, సురేష్, వీరస్వామి, పరమేశ్వర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం



**నడికూడ, జనవరి 25 (జనంసాక్షి):** పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి విమర్శలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను సక్రమంగా నిర్వహిస్తున్న క్రమంలో గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా పారదర్శకంగా చేస్తున్న తరుణంలో గ్రామసభల్లోకి బిఆర్ఎస్ కార్యకర్తలను పంపి గందరగోళం సృష్టిస్తున్నారని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుండా బిఆర్ఎస్ నాయకులు కుట్ర చేస్తున్నారని తెలిపారు. గత పదేళ్ల కాలంలో ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ధర్మారెడ్డి చేసింది ఏమీ లేదని, తన సొంత ఆస్తులు పెంచుకోవడం పైన దృష్టి పెట్టారన్నారు. అంకితభావంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే రేవూరు పై అనిచిత వ్యాఖ్యలు సరికాదని తెలిపారు. రేవూరిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని, గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరిమికోడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్హాల్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్పం కుమార స్వామి, కాంగ్రెస్ నాయకులు పర్నెం మల్లారెడ్డి, పాడి తిరుపతిరెడ్డి, వీర్ల చిన్ని, కుసుమ రాజయ్య, పేర్వాల భాస్కర్, వాంకే రాజయ్య, దుప్పటి సదానందం, చాడ రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మొదటి విడతలో ప్రభుత్వ పథకాలు ఇవ్వాలి

◆ టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ ◆ కార్యదర్శి సామంతుల శ్యామ్



**భూపాలపల్లి, జనవరి 25 (జనంసాక్షి):** జర్నలిస్టులకి మొదటి విడతలో ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి సామంతుల శ్యామ్ .తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు అధికారులు ఇందిరమ్మ ఇండ్లను వెంటనే సాంక్షన్ చేసే విదంగా నియోజకవర్గంలో ని ఎమ్మెల్యేలు మద్దతు తెలపాలని తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజయు) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, సెక్రెటరీ సామంతుల శ్యామ్ లు కోరారు.జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో శనివారం మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు, అన్ని మండలాల్లో పని చేస్తున్నటువంటి జర్నలిస్టు ఇందిరమ్మ ఇళ్లకు అప్లై చేసుకున్నట్లయితే వెంటనే వారికి ఇండ్లను మంజూరు చేయడం కోసం అధికారులతో పాటు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు , మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకరించి వారికి లబ్ధి చేకూరేలా సహాయం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నిరంతరం శ్రమించిన జర్నలిస్టులకు ఎన్నో ఆశలు చూపించిన అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందని ఆవేదన వ్యక్తం చేశారు.నిరంతరం వృత్తిపైరమైన ఇబ్బందులను, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే జర్నలిస్ట్ వృత్తిని వారి మనుగడను కాపాడడం కోసం కనీసం ఈ ప్రభుత్వమైనా సంక్షేమ పథకాలు మొదటి దశలో జర్నలిస్డులకు అందే విధంగా చూడాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ సత్యనారాయణరావుకి ,మంథిని నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్ బాబు ని వారు అభ్యర్థించారు.అంతేకాకుండా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటుకు సరైన స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం



**నర్సంపేట. జనవరి 25 (జనంసాక్షి) :** నర్సంపేట పట్టణంలో గోపి కృష్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ లో డివిజన్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు యుగంధర్ ఆధ్వర్యంలో శనివారం రోటరీక్లబ్ డిస్ట్రిక్ గవర్నర్. శరత్ చంద్ర చౌదరి చేతుల మీదుగా మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ గార్లపాటి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తోట వైద్యానాద్, సెక్రటరీ అకినేపల్లి రాజశేఖర్, జిల్లా రోటరీ క్లబ్ సభ్యులు మోతే జెపాల్ రెడ్డి, దేవనూరి అంజయ్య, మోతె జెపాల్ రెడ్డి, బాదం రంజిత్, ఇరుకు కోటేశ్వర్ రావు, సైప సురేష్, సురేందర్ ,శివన్న,సురేష్, సుమన్, నామాల సత్య నారాయణ, ప్రణయ్, శ్రీరామ కిరణ్ తక్కలపెల్లి శ్రీనివాస రావు .తదితరులు పాల్గొన్నారు

# జాతీయ ఓటర్స్ డే ర్యాలీ



**కాటారం, జనవరి 25 (జనంసాక్షి):** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మండల తహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయం నుంచి గారేపల్లి అంబేద్కర్ కూడలి వరకు ప్లకార్డులు చేత భూని నినాదాలు చేస్తూ, ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు తో పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అడ్లూరి బాపు, మండల పంచాయతీ అధికారి వీరాస్వామి, కాటారం పంచాయతీ కార్యదర్శి షాకీర్ ఖాన్ తో పాటు పలు గ్రామపంచాయతీల కార్యదర్శులు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం





**భీమదేవరపల్లి:జనవరి 25(జనంసాక్షి)** :ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు విలువ గురించి తెలుసుకోవాలి **తహశీల్దార్ ప్రవీణ్ కుమార్** భీమదేవరపల్లి మండలం కేంద్రంలో శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వేడుకలనుఘనంగానిర్వహించారు.తహశీల్దారు, నయాబ్ తహశీల్దారు సూర్యం, పాఠశాలల,విద్యార్థులు,ఉపాధ్యాయులు, ఓటు హక్కు గురించి నినాదాలు చేస్తూ ఊరేగింపుగా వచ్చి ప్రధాన వీధిలో కూడలిలో మానవహరంగా నిల్చొని ప్రాథమిక హక్కు అయిన ఓటును నిజాయితీగా వేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా తహశీల్దారు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు విలువ గురించి తెలుసుకుని ఎన్నికలలో ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు ప్రవీణ్ కుమార్, నయాబ్ తాహశీల్దార్ సూర్యం, సీనియర్ అసిస్టెంట్ సిమన్ నాయక్,ఆర్ ఐ ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ సాయి,ఉపాధ్యాయులు స్టాలిన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం



**నిర్మల్ బ్యూరో, జనవరి25,(జనంసాక్షి) :** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు సిబ్బందికి ఓటు విలువను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్ ఆధ్వర్యంలో బయోకెమిస్ట్ర డిఆర్పి వైద్యులు డా వేణుగోపాలకృష్ణ ,విద్యార్థులు సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించి ఓటు ప్రాముఖ్యతను ఓటు ఆవిశ్యకతను తెలియచేసారు. ఈకార్యక్రమంలో పలువురు వైద్యులు, విద్యార్థులు, బాలాజీ, మానస, వివేక్ క్రిష్ణ, సిబ్బంది మహేష్, ప్రశాంత్ , వర్ష తదితురులు పాల్గొన్నారు.

### 18 సంవత్సరాలు నిండిన యువకులు

# ఓటు హక్కు నమోదు చేసుకోవాలి





**సారంగాపూర్, జనవరి 25 (జనంసాక్షి)** :సారంగాపూర్ మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల తాసిల్దార్ శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, రెవెన్యూ సిబ్బంది కళాశాల ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఓటర్ల దినోత్సవం



**కాటారంజనవరి 25 (జనంసాక్షి)** : కాటారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటర్ల దినోత్సవం జరుపుకున్నారు జాతీయ ఓటర్ల దినోత్సవం- 2025ను కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఇవాళ శనివారం ఘనంగా నిర్వహిస్తున్నా యి. ప్రతి ఏటా జనవరి 25న భారతదేశం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటోంది. 1950లో భారత ఎన్నికల సంఘం(ECI) స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ కేంద్రం ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తోంది. ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాము ఖ్యత తెలియజేసేందుకు 2011 నుంచి ఈ దినోత్స వాన్ని నిర్వహిస్తున్నారు. కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎన్, నర్సయ్య ఆదేశాల మేరకు ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ బుర్ర రాజబాబు గౌడ్, ఆధ్వర్యంలో ఓటరు అనే కార్యక్రమం పై ఈరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ బుర్ర రాజబాబు గౌడ్, మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకోవాలని వివిధ స్థాయిలలో జరిగే ఎన్నికల్లో నిష్పక్ష పాతంగా నిజాయి తీగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఓటరు చైతన్యమే ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని ఆయన సూచించారు. విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును ఉపయోగించు కోవాలని, చెబుతూ.. విద్యార్థిని విద్యార్థుల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ బుర్ర రాజబాబు గౌడ్‌తో పాటు. కళాశాల ఉపాధ్యాయులు రెడ్డి మల్ల యాకూబ్, బొక్క స్వామి, బరిగెల సంపత్, పోటు తిరుపతి, గుగులోతు దేవోజి, కళాశాల జూనియర్ అసిస్టెంట్, ఎండి షఫీ, లైబ్రేరియన్ రాచకట్ల విజయ, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి ఓటే పునాది : తహసిల్దార్ తోట రవీందర్

- 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి
- సీనియర్ సిటిజన్ లను శాలువాతో సన్మానించిన తాహసిల్దార్, ఎంఈఓ



**మంగపేట, జనవరి 25(జనంసాక్షి)** :ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే విధానమే ప్రజాస్వామ్యమని అటువంటి విధానమే మన భారతదేశంలో అమలవుతుందని అందుకే ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని స్థానిక తహసిల్దార్ తోట రవీందర్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్ పాఠశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందాలని, ఓటు హక్కు పొందినవారు తప్పనిసరిగా తమ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నటువంటి విద్యార్థినీ, విద్యార్థులకు, గ్రామస్తులకు జాతీయ ఓటర్ల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించి గ్రామంలోని సీనియర్ సిటిజన్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. అలాగే విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే మండలంలోని ఉత్తమ బూత్ లెవెల్ ఆఫీసర్లకు ప్రశంస పత్రాలను వారు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ జబ్బూరి మల్లేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారిని పొదెం మేనక, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బందారపు శ్రీనివాస్, సర్వేయర్ సఫియా బేగం, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల బూత్ లెవెల్ ఆఫీసర్ లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీ రాజకీయ యుద్ధభేరి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

- తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



**భూపాలపల్లి, జనవరి 25 (జనంసాక్షి):**ఫిబ్రవరి 2 వ తేదీ నా జరగబోయే బిసి రాజకీయ యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు రవి పటేల్ మాట్లాడుతూ బీసీ సభకు పెద్ద ఎత్తున జిల్లా ప్రజలు , అన్ని బీసీ సంఘాల జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ,మండల అధ్యక్షులు , యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీసీల ప్రధాన డిమాండ్లు బీసీలకు ప్రభుత్వ ఇస్తా అన్న 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు నిర్వహించాలి. బీసీ పాలిట శాపంగా మారిన ఈడబ్ల్యూఎస్ వెంటనే రద్దు చేయాలి, బిసి పేద బిడ్డలకు ప్రభుత్వ భూమి పంపిణీ చేయాలని , చేతి కుల వృత్తులను పరిశ్రమలుగా గుర్తించి ప్రోత్సహించాలని ప్రధాన డిమాండ్లతో, ఫిబ్రవరి 2 తేదీ నా తీన్మార్ మల్లన్న, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, ఇతర బీసీ సంఘాలు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, అఖిలేష్ యాదవ్ లాంటి బిసి ఇతర రాష్ట్రాల నాయకులు, బీసీ గర్జనకు వస్తున్నారు కావున జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున బీసీ ప్రజలు తరలిరావాలని రవి పటేల్ పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు .ఈ పత్రిక సమావేశంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, జాతీయ బీసీ సంఘం నాయకులు, భూపాలపల్లి జిల్లా బీసీ కుల సంఘాల అధ్యక్షులు ,బిసి మీడియా మిత్రులు యువత పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఓటు వేయడంలో ఎప్పుడు విఫలం కావద్దు

- బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ



**బెల్లంపల్లి, జనవరి 25, (జనంసాక్షి)** :ప్రజలు ఎన్నికల్లో ఓటు వేయడంలో ఎప్పుడు విఫలం కావద్దని బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ అన్నారు. శనివారం ఆయన జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియం నుంచి నెంబర్ 2 మైదానం వరకు భారీ జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పురోగతి, మీ సంక్షేమం, మీ సంతోషం కోసం ఎన్నికల్లో ఓటు వేయడంలో ఎప్పుడు విఫలం కావద్దని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులను నిర్దేశించేది ఓటరే అని అభివృద్ధి వైపు పయనించాలన్న, సరైన పాలకులను ఎన్నుకోవాలన్నా ఓటరు చేతిలోనే ఉంది అని అన్నారు. స్థానిక సంస్థలు, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకుంటే దేశ భవిష్యత్తు నిర్దేశించే అస్త్రం అవుతుందని వివరించారు. నేడు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మేము ప్రలోభాలకు గురికాకుండా, మందు, విందులకు దూరంగా ఉంటూ అభివృద్ధి సంక్షేమం కొరకు నిస్వార్థంగా ప్రజాసేవ చేసే వారికి మేము ఓట్లు వేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. మీ ఓటు మీ భద్రత, మీ బాధ్యత, మీ ఓటు మీ హక్కు మీ వాక్కు మీ ఓటు అవినీతిపై వేటు, అభివృద్ధికి చోటు మీరు వేసే ఓటు చూపుడు వేలుతో తరతరాలను మారుస్తుంది నేడే ఓటరుగా పేరును నమోదు చేసుకోండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి తహసీల్దార్ జ్యోత్స్న, బూత్ లెవల్ ఆఫీసర్లు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రథమ బహుమతి పొందిన
# శ్రీ రామకృష్ణ విద్యాలయ విద్యార్థి



**బచ్చన్నపేట, జనవరి 25 (జనంసాక్షి):**15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండల స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలలో శ్రీ రామకృష్ణ విద్యాలయం ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి గౌడుగు అభినవ్ కిరణ్ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రశంషా పత్రం అందుకోవడం అందుకున్నాడు . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కరికే ఊర్మిళ ప్రసాద్ బాబు . ప్రిన్సిపాల్ నిమ్మ రాంరెడ్డి విద్యార్థిని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు గుగ్గిళ్ల కరుణాకర్ రెడ్డి, వేములవాడ భాస్కర్, ఏలికట్టే నర్సింహులు, వడ్డేపల్లి మోనాలీసా, ఇజ్జగిరి మంజుల, అలుబోజు గీత, గౌడుగు శారదా. తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# ఫీల్డ్ అసిస్టెంట్‌లపై దాడి హేయమైన చర్య

- చెన్నారావుపేట ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షులు గుగులోతు రమేష్



**చెన్నారావుపేట, జనవరి 25 (జనంసాక్షి):** ఫీల్డ్ అసిస్టెంట్‌లపై దాడులు చేయడం హేయమైన చర్య అని చెన్నారావుపేట ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షులు గుగులోతు రమేష్ అన్నారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కాని ఆత్మీయ భరోసా జాబితాలలో పేర్లు రాకుంటే ఫీల్డ్ అసిస్టెంట్లదే తప్పని వారిపై దాడులకు దిగుతున్నారన్నారు. దాడులకు దిగడం చట్టరీత్యా నేరమన్నారు. ఇప్పటికైనా గ్రామాలలోని ప్రజలు ఫీల్డ్ అసిస్టెంట్లను తోటి మనుషులుగా గుర్తించి ఫీల్డ్ అసిస్టెంట్ లపై జరిగే దాడులను ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల ఉపాధ్యక్షులు గుగులోతు మోహన్, కమిటీ సభ్యులు ఇస్లావత్ రాములు, కన్నం తిరుపతి, శ్రీదేవి, శ్రీలత, కవిత, రాజయ్య, వసంత, హయాజ్, కరుణాకర్, రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం



**మల్హర్, జనవరి 25(జనంసాక్షి)** :భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో శనివారం రోజున జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపిపి చింతల పల్లి మాలహాల్ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యనికి ఊపిరి ఓటు, ప్రజల చేతులలో పశుపతాస్త్రం ఓటు అని అన్నారు. అనంతరం మల్హర్ రావు మండల తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుచూ పటిష్ఠమైన దేశ నిర్మాణానికి పునాది ఓటు, ప్రపంచంలోనే అతిపెద్ద దేశం ఐన భారత దేశంలో ఓటర్ల సంఖ్య వంద కోట్లకు చేరడం భారతీయులుగా మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఓటరుగా నమోదుదవుదాం, ఓటు హక్కును పొందదాం, ప్రజాస్వామ్యన్ని పరిరక్షించుకుందాం అని విద్యార్థిని,విద్యార్థులు స్లోగన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్యామ్ సుందర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పదంతో వ్యక్తి మృతి



**నూగూర్, వెంకటాపురం జనవరి 25(జనంసాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బెస్త గూడెం గ్రామంలో విషాద ఛాయలు చోటు చేసుకొన్నాయి. బెస్త గూడెం గ్రామానికి చెందిన గుండారపు వెంకటేశ్వర్లు (50) అనే వ్యక్తి అటవీ ప్రాంతంలో అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు బెస్త గూడెం స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యులు గుండారపు వెంకటేశ్వర్లు మూడు రోజుల నుండి కనిపించడం లేదని తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

● **పట్టణ అధ్యక్షులు పల్లె రాజు , పిసిసి కార్యదర్శి రఘునాథ్ రెడ్డి**

**రామకృష్ణాపూర్, జనవరి 25(జనంసాక్షి):** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, పిసిసి కార్యదర్శి రఘునారెడ్డి లు సమావేశంలో మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో ప్రజాపాలన ఏర్పాటు చేశారన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న



పేద ప్రజలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయుటకు సంకల్పించారన్నారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో సుమారు 1300 మంది అప్లికేషన్ పెట్టుకోవడం జరిగిందన్నారు. అందులో 850 సెలెక్ట్ చేయడం జరిగిందన్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో సింగరేణి కార్మికులకు 20 వేల పెన్షన్ వచ్చే కార్మికులను రేషన్ కార్డులకు సెలెక్ట్ చేయలేదన్నారు. ఈ విషయాన్ని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. మళ్లీ ఒకసారి అప్లికేషన్స్ తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చే విధంగా ఎమ్మెల్యే చొరవ తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, నీలం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రజకుల సమస్యలు పరిష్కరించాలి

● **రజక సంఘం అధ్యక్షులు నడిగోట తిరుపతి**



**రామకృష్ణాపూర్, జనవరి 25(జనంసాక్షి):** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ ఆర్ కె పాఠశాల సమీపంలో గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘం అధ్యక్షులు నడిగోట తిరుపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం వమాట్లాడుతూ రజకులకు దోబీగాట్లు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో అమరవాది చెరువులో రజకులు బట్టలు ఉతికే వారని, వారికి దోబిగాట్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం సహకరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో రజకులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదని, రజకులను చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మడికంటి రాజయ్య, ప్రధాన కార్యదర్శి పున్నం సమ్మయ్య, కోశాధికారి కంచర్ల శ్రీనివాస్, కార్యదర్శి నడిగోట నాగరాజు, మహిళా అధ్యక్షురాలు జాలిగం రాజేశ్వరి, టౌన్ ప్రెసిడెంట్ రామచందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కార్యదర్శి పాయిరాల రాములు,రజక సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



## చిల్డ్రన్ పార్క్ కు శంకుస్థాపన

**రామకృష్ణాపూర్, జనవరి 25(జనంసాక్షి):** క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ 2వ,వార్డ్ తిలక్ నగర్ పార్క్ ఏరియాలో వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో చిల్డ్రన్ పార్కు ఆరు లక్షల వ్యయంతో చేసే పనులకు శనివారం వార్డు ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆశీస్సులతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వార్డు ప్రజలు సౌకర్యం కొరకు గత మూడు నెలల క్రితం ఓపెన్ జీమ్ ఏర్పాటు చేశామని, ప్రస్తుతం చిల్డ్రన్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని, నాలుగైదు రోజులలో పూర్తవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, కాంట్రాక్టర్ అశోక్, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా ఆరంభమైన వార్షికోత్సవ ఉత్సవాలు

**ఖానాపూర్ జనవరి 25 (జనంసాక్షి) :** శ్రీ వీరాంజనేయ శివ సాయి జంగల్ హనుమాన్ ఆలయ 28వ వార్షికోత్సవ ఉత్సవాలు వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. శనివారం ద్వజారోహణతో ఉత్సవ కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు అంకం రాజేందర్ ప్రారంభించారు. అలాగే శ్రీ సాయి సచ్చరిత్ర గురు చరిత్ర పారాయణం వందలాది భక్తులతో ఆరంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు మాట్లాడారు. సాయి వార్షికోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొక్కుల ప్రదీప్, కోశాధికారులు శేఖరయ్య, కరిపె శ్రీనివాస్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు



దొనికేని దయానంద్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కల్వకుంట్ల నారాయణ, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బిసి రాజన్న, నాయకులు వెంకటప్పయ్య, కొత్తపెల్లి సురేష్ కుమార్, కొండాడి గంగారావు, కారింగుల సుమన్, బక్క శెట్టి లక్ష్మణ్, మహాజన్ జితేందర్, నిమ్మల శ్రీనివాస్, కారింగుల రాములు, రాజేశ్వర్, ఘంటసాల గంగాధర్, సంజీవరావు, తిలక్ రావు, గంగారం, తదితరులు పాల్గొన్నారు.



## కాగజ్ నగర్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు సన్మానం

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జనవరి 25 ( జనం సాక్షి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు శనివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ దండే విటల్, జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి లు హాజరయ్యారు. మున్సిపాలిటీలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా అభివృద్ధి కోసం కౌన్సిల్ సభ్యులు పనిచేసినట్లు ఎమ్మెల్సీ దండేవిటల్ పేర్కొన్నారు. అలాగే అధికారులు సైతం కౌన్సిల్ సభ్యులకు సహకరించి సుపరీ పాలన అందించాలని అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ , కౌన్సిల్ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, కమిషనర్ అంజయ్య, పలు శాఖల అధికారులు, ఉద్యోగులు , సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

● **మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్**

**బెల్లంపల్లి, జనవరి 25, (జనంసాక్షి) :** పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని బెల్లంపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్ అన్నారు. శనివారం ఆయన బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చింతల గూడెం గ్రామంలో డిఎంఎఫ్టీ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పల్లెల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అన్నారు. గత పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లెలను చిన్నచూపు చూసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం పల్లెలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, నాయకులు దామోదర్ గౌడ్, చిలుముల శ్రీనివాస్, పూదరి గణేష్, చేరుకొమ్ము రాజన్న, కళ్యాణం శంకర్, జంగంపల్లి లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ విద్యాలయ విద్యార్థికి ప్రథమ బహుమతి



**బచ్చన్నపేట జనవరి 24 (జనం సాక్షి) :** 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండల స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలలో శ్రీ రామకృష్ణ విద్యాలయం ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి గొడుగు అభినవ్ కిరణ్ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రశంసా పత్రం అందుకోవడం అందుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కరికే ఊర్మిళ ప్రసాద్ బాబు . ప్రిన్సిపాల్ నిమ్మ రాంరెడ్డి విద్యార్థిని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు గుగ్గిళ్ల కరుణాకర్ రెడ్డి, వేములవాడ భాస్కర్, ఏలికట్టే నర్సింహులు, వడ్డేపల్లి మోనాలీసా, ఇజ్జగిరి మంజుల, అలుబోజు గీత, గొడుగు శారదా. తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు

# అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిగా పని చేద్దాం

● **బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జనవరి 25 ( జనం సాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా పరిచేద్దామని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ఎస్. సి మోర్చా ఆధ్వర్యంలో పట్టణంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అక్కడ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యంత



శక్తివంతమైనదని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తోట విజయ్, జిల్లా అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, ఉపాధ్యక్షులు విశ్వేశ్వరరావు, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు అండగా బిజెపి ప్రభుత్వం

● **ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**సారంగాపూర్ జనవరి 25 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో శనివారం వ్యవసాయ మార్కెట్ యార్డు లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. రైతుల బాసటగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కందుల క్వింటాలుకు రూ. 7550 మద్దతు ధర ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిర్మల్ నియోజకవర్గాన్ని అభివృద్ధికి గత ఏడాది కాలంలో రూ. 850 కోట్ల నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. రైతులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది, సొసైటీ చైర్మన్ నారాయణ రెడ్డి, రామ్ శంకర్ రెడ్డి, , రావుల రాంనాథ్, చెన్న రాజేశ్వర్ ,సత్యనారాయణ గౌడ్, కరిపే విలాస్, పోతన్న బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం







**బెల్లంపల్లి, జనవరి 25, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకుని తాసిల్దార్ బోజన్న అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్ , సీనియర్ సహాయకులు లక్ష్మినారాయణ, ఏపీవో నవీన్ కుమార్ సిబ్బంది గ్రామ స్థాయి అధికారులు ఓటరు నమోదు పై అవగాహణ కలిపిస్తూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

**ఖానాపూర్ జనవరి 25 (జనంసాక్షి) :** నియోజకవర్గ కేంద్రంలో తహసిల్దార్ శివరాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. శనివారం ఈ సందర్భంగా ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నినాదాలు చేశారు. బి ఎల్ ఓ లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

**చెన్నారావుపేట, జనవరి 25 (జనం సాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఏ.ఉదయ్ కుమార్, హంస రామకృష్ణల ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన కల్పించి పలు రకాల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు వేసిన రంగవల్లులు, చిత్రలేఖనం అందరిని ఆకట్టుకున్నాయి.ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు హంస రామకృష్ణ, ఉపాధ్యాయులు రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఎల్. మొగిలి, గజవెల్లి సుందర్, కె. మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, క్రాఫ్ట్ టీచర్ ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.

**నూగూర్ వెంకటాపురం జనవరి 25(జనం సాక్షి ):** మండల కేంద్రంలోని ఏజిహెచ్ఎస్ చిరుతపల్లి -2 నందు బర్లగూడెం పంచాయతీలోని చిరుతపల్లి గ్రామ పోలింగ్ స్టేషన్ 28,29పరిధిలో పంచాయతీ సెక్రెటరీ తాటి మౌనిక, బిఎల్ఓ లు కొర్స సమ్మక్క , కొర్స రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ర్యాలీ,మానవహారం, ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవానికి ముఖ్య అతిథిగా వెంకటాపురం తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య, డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ హాజరై మాట్లాడారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్నవారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.మొదటి బహుమతిని పాఠశాల ఉపాధ్యాయురాలు వినోద,సునీత ,రెండవ బహుమతి ప్రియదర్శిని టీం, మూడవ బహుమతి శ్రీవల్లి టీం పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు ప్రదానం చేశారు.

**ఏటూరునాగారం, జనవరి 25 (జనంసాక్షి) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం నందు జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల స్వేప్ విభాగము మరియు రాజనీతి శాస్త్ర ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపల్ డా బి రేణుక, స్వేప్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సిహెచ్ వెంకటయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జ్యోతి, భాస్కర్, సుమలత, జీవవేణి, భావన, శేఖర్ తదితర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

**గణపురం, జనవరి 25 (జనంసాక్షి) :** మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగోలి కార్యక్రమంతో పాటు ర్యాలీ నిర్వహించారు. చెల్పూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్, ఆర్ఐ రెహమత్, అశోక్,పంచాయతీరాజ్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల జనవరి 25 (జనంసాక్షి) :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రజా స్వామ్య వ్యవస్థ పదిలంగా ఉండాలన్నా, ప్రజల గొంతుకలు వినపడాలన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవడం తప్పని సరి అని తాసిల్దార్ హేమ తెలిపారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మానవహారం నిర్వహించి ఓటరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కోడెపాక రఘుపతి, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఆర్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

**గణపురం,జనవరి 25 ( జనం సాక్షి ):** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిపై మానవహారం చేపట్టారు. ర్యాలీ అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అధికారులతో కలిసి విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్, దూలం కుమారస్వామి గౌడ్, డిటి భాస్కర్, ఎమ్ ఆర్ ఐ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



## వార్డు సభలో దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

● పదో వార్డ్ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్

**నర్సంపేట, జనవరి 25 (జనం సాక్షి) :** నర్సంపేట పట్టణంలోని పదవ వార్డులో ప్రజా పాలన లోదరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని. నాగిశెట్టి పద్మ ప్రసాద్ శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ. వార్డులో దరఖాస్తు తీసుకున్న వారికి వెంటనే ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంతవరకు పథకాలు అమలు కావడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఎంతోమంది రేషన్ కార్డు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా ఇల్లు లేక స్థలం లేక నిరుపేదలు కష్టకాలంలో ఉన్నారని తెలిపారు. వెంటనే అమలు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ కె శ్రీ మాత. వై విజయ్. శంకర్. సంపత్. ఆర్ పి సువర్ణ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**నల్లబెల్లి, జనవరి 25 (జనంసాక్షి):** మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పెద్ది మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్య పడతాయని నమ్మి పార్టీలోకి వస్తున్నట్లు చెప్పారు. పార్టీలో చేరిన వారిలో సూరబోయిన రాంబాబు, రాయపురపు సమ్మయ్య లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నారక్కపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు తిప్పారపు రాంబాబు, ప్రధాన కార్యదర్శి పెంట శివ, మండల నాయకులు వక్కల చంద్రమౌళి, ఓదెల రవి, మాజీ సర్పంచ్ మోర్తాల రామారావు, కారుకూరి శ్రీనివాస్, పెరుగు కృష్ణమూర్తి, ముత్నేని చంద్రశేఖర్, కన్నూరి రమేష్, పోగులపైడి తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డికి తరలిన కామ్రేడ్లు

**బచ్చన్నపేట జనవరి 25 ( జనం సాక్షి):** సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలకు బచ్చన్నపేట మండలం నుండి సంగారెడ్డికి మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ జెండా ఊపి ప్రారంభించగా బయలుదేరిన మండల సిపిఎం నాయకులు రామగల అశోక్. గంగరబోయిన సమ్మయ్య. ఇంజ ఎల్లయ్య. రావుల రవీందర్ రెడ్డి. మినలాపురం ఎల్లయ్య. ఐలయ్య. రాజు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఎన్నికల ఓటర్ నమోదు అధికారిగా ములుగు తాసీల్దార్



**ములుగు ప్రతినిధి, జనవరి 25 (జనంసాక్షి) :** రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 15 వ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకుని ఉత్తమ ఎన్నికల విధానాల అనుసరణ బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసు గా ములుగు తహసిల్దార్ ఎన్ విజయ భాస్కర్ ప్రశంసా పత్రం పొందారు.

## ప్రజలను మోసగించేందుకే గ్రామసభలు



పాలకుర్తి జనవరి 25 (జనంసాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, రాబోయే స్థానిక సంస్థల్లో ఓట్లు దండుకోవడానికి మరోసారి ప్రజలను మోసం చేసేందుకే గ్రామసభలను నిర్వహించారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ ధ్వజమెత్తారు, శనివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి తో కలిసి మాట్లాడారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు నిరుపేదలను మధ్య పెట్టేందుకేనని విమర్శించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు, ఈ సమావేశం లో నాయకులు కడుదుల కరుణాకర్ రెడ్డి, దొంత మల్ల గణేష్, మామిండ్ల శోభన్బాబు, పసుల వెంకటేష్, ఎండి. రాజ్మొహ్మద్, బానోత్ మహేందర్ నాయక్, శేరి వెంకన్న, లకావత్ నాగరాజు నాయక్, సురేష్ నాయక్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు ఉన్నారు.

## సింగరేణి ఉత్తమ అధికారిగా డాక్టర్ తోట గోపికృష్ణ



**భూపాలపల్లి, జనవరి 25 (జనం సాక్షి) :** భూపాలపల్లి ఏరియా సింగరేణి కాలరీస్ లిమిటెడ్ నుండి ఉత్తమ అధికారి డాక్టర్ తోట గోపీకృష్ణ ఏరియా హాస్పిటల్ ఎంపికయ్యారు. వారిని కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో గణతంత్ర దినోత్సవ వేడుకలలో సి అండ్ యండి డైరెక్టర్ లు సన్మానించనున్నారు. 2007 నుండి భూపాలపల్లి ఏరియా ఆసుపత్రిలో రోగులకు సేవలందిస్తున్నందుకు గుర్తుగా ఉత్తమ అధికారి ఎంపికయ్యారు. ప్రస్తుతం చెవి ముక్కు గొంతు స్పెషలిస్ట్ గా సేవలందిస్తున్నారు. గోపాలకృష్ణను ఏరియా అధికారులందరితో పాటు జియం రాజేశ్వరరెడ్డి, యస్ ఒ టు జియం కవీంద్ర, డాక్టర్ పద్మజ ఏసియంఓ అభినందించారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

● తాసిల్దార్ హేమ



**చిట్యాల, జనవరి 25 (జనంసాక్షి) :** అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ హేమ అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో ని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో నాలుగవ అంగన్వాడి కేంద్రంలోని అంగన్వాడి పిల్లలకు జిల్లా శిశు సంక్షేమ అధికారి చిన్నయ్య ఆదేశానుసారం తాసిల్దార్ హేమ, ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద, ఎంఈఓ కోడెపాక రఘుపతి చేతులమీదుగా అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రఘుపతి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన మల్లూరు క్షేత్రం



**మంగపేట జనవరి 25 (జనంసాక్షి) :** రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన స్వయంభువు క్షేత్రము మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శనివారం కావడంతో స్వామివారి ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు వరంగల్, ఖమ్మం, హైద్రాబాద్, విజయవాడ వంటి వివిధ సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి చింతామణి జలపాతం వద్ద పుణ్యాస్థానాలను ఆచరించి భక్తులు స్వామివారిని అలాగే ఆదిలక్ష్మి చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు భక్తులకు స్వామివారి ఆలయ చరిత్ర విశిష్టతను తెలిపి స్వామివారి తీర్ధ ప్రసాదాలు, ఆశీర్వాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖర్ శర్మ ,కారంపూడి పవనా కుమారాచార్యులు, ఏడునూతల ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ ఆలయ సిబ్బంది లక్ష్మీనారాయణ, శేషు, అజయ్, గణేష్, నవీన్, పుల్లయ్య లు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**వాజేడు (జనంసాక్షి) :** ములుగు జిల్లా వాజేడు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి భద్రాచలం ప్రజలకు సేవలు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత, మాజీ సర్పంచ్ తల్లి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాట్ల వాసు బాబు, చెన్నం ఎల్లయ్య, ఎస్కే కాజావలి, కాకర్లపూడి కళ్యాణ్, తల్లడి నాన బాబు, సేవాదళ్ మండల అధ్యక్షులు రాణి మేకల రాంబాబు కాళీ, బాబు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

**చెన్నారావుపేట, జనవరి 25(జనం సాక్షి):** రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని మగ్ధుం పురం గ్రామ శివారులోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో చెన్నారావుపేట- నర్సంపేట ప్రధాన రహదారి పై శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... కొత్తగూడ మండలం కార్లాయి గ్రామానికి చెందిన కొట్టం కుమారస్వామి చెన్నారావుపేట వైపు తన ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. నర్సంపేట మండలం ఇటకాలపల్లి గ్రామానికి చెందిన జలిగం రంజిత్ కుమార్ చెన్నారావుపేట నుండి నర్సంపేట వైపు వస్తున్నాడు. జయముఖి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోకి రాగానే చెన్నారావుపేట-నర్సంపేట ప్రధాన రహదారి పై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ: కొన్నాయి. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది తీవ్ర గాయాల పాలైన కుమారస్వామి, రంజిత్ కుమార్ లను చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కార్లాయి గ్రామానికి చెందిన కొట్టం కుమారస్వామి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

## ముగిసిన ప్రజాపాలన గ్రామసభలు



**చెన్నారావుపేట, జనవరి 25(జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలు శనివారం ముగిశాయి. చివరి రోజున మండలంలోని అక్కల్ చెడ, గొల్లభామ తండా, కాల్ నాయక్ తండ, జీడిగడ్డ తండా, 16 చింతల తండా గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాబితాలలో పేర్లు లేని లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని జాబితాలో పేర్లు నమోదు కాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకున్నట్లయితే అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఫణి కుమార్, గ్రామ స్పెషల్ ఆఫీసర్లు జాటోతు మంజీలాల్, సృజన్ కుమార్, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, రాధిక, పంచాయతీ కార్యదర్శులు తిప్పని చేరాలు, సంతోష్, వికాస్, రఘురామ కృష్ణ, మహేష్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో 25వ క్రీడ వార్షికోత్సవం



**భూపాలపల్లి, జనవరి 25 (జనం సాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి కాలరీస్ శుక్రవారం సాయంత్రం కాకతీయ స్టేడియం, ఎండి క్వార్టర్స్, సుభాష్ కాలనీ లో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 25వ క్రీడా వార్షికోత్సవం నిర్వహిం చామని ఏరియా అధికార ప్రతినిధి, కే మారుతి (పర్సనల్ మేనేజర్) తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులకు రన్నింగ్ పోటీలు , వచ్చిన గెస్ట్ లకి షాట్ పుట్ , బాల్ త్రో పోటీలను నిర్వహించారు. భూపాల్ పల్లి ఏరియా సింగరేణి ఉద్యోగులకు ఉద్యోగినులకు 2024 25 సంవత్సరానికి సంబంధించిన వివిధ క్రీడలను 2024 సెప్టెంబర్ 9 నుండి నవంబర్ 11 వరకు నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఆల్ ఇండియా పబ్లిక్ సెక్టర్ కోల్ ఇండియా పోటీలలో మెడల్స్ సాధించిన క్రీడాకారులని శాలువా బహుమతులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏ రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి వారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా ప్రెసిడెంట్ సునీత రాజేశ్వర్ రెడ్డి , ఎస్ ఓ టు జి ఎం ఎస్ రవీంద్ర , ఏజెంట్ టి .వెంకట్రామిరెడ్డి , ఏజీఎం (ఈ అండ్ యం) రామకృష్ణారెడ్డి , ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ బి మధుకర్ రెడ్డి , ఏఐటియుసి బ్రాంచ్ నాయకులు అబ్దుల్ ఆసిఫ్ పాషా , క్రీడల గౌరవ కార్యదర్శి పి శ్రావణ్ కుమార్ , స్పోర్ట్స్ సూపర్వైజర్ శ్రీనివాస్, క్రీడాకారులు పాకా శ్రీనివాస్, టీ పురుషోత్తం, శ్రీనివాస్ రెడ్డి, జబ్బ లక్ష్మయ్య, కే చంద్రశేఖర్ వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు యూనియన్ నాయకులు క్రీడాకారులు సుభాష్ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారనీ ఏరియా అధికార ప్రతినిధి తెలిపారు.

## ఘనంగా బుగులు వెంకటేశ్వర స్వామి వార కళ్యాణం



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 25 , ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండల కేంద్రములోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానములో శనివారం రోజున శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి వారి వార కళ్యా ణము అర్చకులు వేదమంత్రోచ్చరణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పట్ట ణాల నుండి భక్తులు కళ్యాణాన్ని కన్నుల పండుగగా తిలకించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. శ్రీ స్వామివారి కళ్యాణానం తరము అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ ధర్మకర్తలు, దేవాలయ ఈవో లక్ష్మీ ప్రస న్న,దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రధా న అర్చకుడు బ్రాహ్మణపెల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది వీరన్న,విశాల్,గాదె రాజశేఖర్,కృష్ణ, మహేష్, అన్న ప్రసాద దాతలు చాడ విజయేందర్ రెడ్డి, సరిత, పొన్నం రాజు,స్రవంతి, వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- ఎస్ఐ రేఖ అశోక్

గణపురం, జనవరి 25 ( జనం సాక్షి): మండలంలో నేరాల నియంత్రణ కోసం ఏర్పాటు చేయనున్న సీసీ కెమెరాల కు అన్ని వర్గాలు ముందుకు వచ్చి సహకరించాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. మండలంలోని మాధవరావుపల్లి కాలనీవాసులు కమ్యూనిటీ పోలీసులో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు విషయమై గణపురం ఎస్ఐ గ్రామస్తులతో మాట్లాడి సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించగా వారు ముందుకు వచ్చి కెమెరాల ఏర్పాటుకు కావలసిన రూ.లక్ష ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో శనివారం సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసే టెక్నీషియన్ కు అందజేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు రూ. లక్ష అందజేసిన మాధవరావు పల్లి కాలనీవాసులకు ఎస్ఐ కృతజ్ఞతలు తెలిపారు.



## కుడికాలువ పనులను పరిశీలించిన మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి

**లింగాల గణపురం, జనవరి 25, (జనం సాక్షి) :** ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామం మీదుగా వెళ్ళు 16 ఎల్, నాగరం గ్రామం మీదుగా 17 ఎల్, కళ్లెం గ్రామం మీదుగా 18 ఎల్, 19 ఎల్ కాలువ, మాణిక్యపురం మిదుగా 20 ఎల్ ద్వారా సిరిపురం, జీడికల్ గ్రామాలకు వేళ్ళు కాలువలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి సంబంధితశాఖ డిఈ రవికుమార్ తో కలిసిపరిశీలించి ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి అన్ని గ్రామాల చెరువులు కుంటలు నిండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడుతూ పుష్కర కాలంగా పెండింగ్లో ఉన్న అశ్వరావుపల్లి కుడికాలువ పనులు ఈ పంట సాగుతో పూర్తి కానున్నాయని అన్నారు. మండలంలో సాగుకు జీవనాధారంగా ఉన్నటువంటి ఈ కాలువ మన మండలానికి ప్రారంభమయ్యే దశ చివరి వరకు ఈ ప్రధానకాలువకు సంబంధించినటువంటి ఐదు ఉప కాలవలు పూర్తిగా అసంపూర్తిగా ఒక్క ఉపకాలువ కూడా పూర్తి కాని తరుణంలో కడియం శ్రీహరి మూడు మాసాలుగా మండలంలోని చివరి ఆయకట్టు వరకు నీరు అందించేదిశగా కంకణంకట్టుకొని పలుమా ర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి అటు అధికారులను,కాంట్రాక్టులను మండ ల స్థాయిలో ఉన్న నాయకులను అప్రమత్తం చేస్తూ ఈ పనిలో విజయవంతం సాధించే దిశగా పయనిస్తు న్నందుకు ముందుగా వారికి మండల పక్షాన ధన్యవా దాలు తెలిపారు. ఆయన వెంట కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు కీసర దిలీప్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు లొక్కుంట్ల ప్రవీణ్, జీడికల్ ఆలయ చైర్మన్ ఏలే మూర్తి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లంపల్లి నాగేందర్ , మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్ , జిల్లా కార్యదర్శి దామేర నాగరాజు, బొట్ల భాస్కర్,దూసరి గణపతి, మార్పు శ్రీనివాస్ రెడ్డి, చౌదర్పల్లి విజయ భాస్కర్, కాటం కుమార్, మాజీ ఎంపీటీసీ గవల మల్లేశం,వేముల కృష్ణారెడ్డి, బత్తిని అశోక్ కుమార్, చిటకోరు సంపత్ , బుసిగంపల ఆంజనేయులు, పిట్టల రాజు , రాగం నారాయణ , గైని ప్రవీణ్ , ముమ్మాటి శ్రీనివాస్ ,మబ్బు రమేష్, దేవరాయ రాజు, కిషోర్ , ఏఈ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# యధేచ్ఛగా అక్రమ మొరం దందా

- **మామూలు మత్తులో పట్టించుకోని అధికారులు..**

**భీమదేవరపల్లి, జనవరి 25(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలంలో రోజు రోజుకు మట్టి, మొరం దందా చెలరేగిపోతుంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో యథేచ్ఛగా మట్టిని తవ్వుతూ డబ్బులు సంపాదిస్తున్నారు. కొందరు వ్యక్తులు. మండలంలోని కొత్తకొండ గుట్ట పరిసర ప్రాంతాల నుండి యథేచ్ఛగా మొరం మట్టి రవాణా చేస్తున్నారు.సంబంధిత అధికార యంత్రంగానికి తెలిసి జరుగుతుందా లేదా అనేది ప్రశ్నార్ధకం ? రాత్రి, పగలు మట్టి రవాణా చేస్తూ మైనరు బాలుడితో జేసీబీ నడిపిస్తూ గొల్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని ప్రశ్నిస్తే అధికారులే నా మనుషులు ఎవరికి చెప్పిన నాకేం కాదు అని బదులిచ్చిన వైనం. కొత్తకొండ గుట్ట పరిసరాల శివార్లలో ఎక్కువగా అక్రమ మట్టి రవాణా చేస్తూ వాల్టా చట్టాన్ని ఉల్టా పల్టా చేస్తూ, తూట్లు కొడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.



## బస్సులను బస్టాండ్‌లోనే నిలపాలి

**ఎస్సై పవన్ కుమార్**



**పాలకుర్తి, జనవరి 25 (జనంసాక్షి) :** పాలకుర్తి కి వచ్చే బస్సులు రాజీవ్ చౌరస్తాలో ఆపకుండా బస్టాండ్ లోనే బస్సులను నిలుపాలని స్థానిక ఎస్సై దూలం పవన్ కుమార్ ఉన్నారు, శనివారం మండలం లోని స్థానిక బస్టాండ్ ను ఆయన సందర్శించి స్థానిక కంట్రోలర్ కు పలు సూచనలు చేశారు, హనుమకొండ, జనగాం, తొర్రూర్, సూర్యాపేట రూట్ ల నుంచి వచ్చే బస్సులు ఎట్టి పరిస్థితిలోనూ రాజీవ్ చౌరస్తాలో ఆపకూడదని, బస్టాండ్ లోనే ప్రయాణికులను దించాలని, బస్టాండ్ లోనే ప్రయాణికులను ఎక్కించుకోవాలని కంట్రోలర్ కు, డ్రైవర్లకు సూచించారు, అదేవిధంగా మండలంలోని ఆటో డ్రైవర్లకు కూడా రాజీవ్ చౌరస్తాలో ఆటోలను నిలపకూడదని, బస్టాండ్ వెనుక ప్రాంతంలో తమ యొక్క ఆటోలను నిలిపి ప్రయాణికులను తమ యొక్క గమ్యస్థానాలకు చేర్చాలని, నిబంధనలు అతిక్రమించి రాజీవ్ చౌరస్తాలో ఆటోలను నిలిపిన యెడల ఫైన్లు విధించడం జరుగుతుందని ఆటో డ్రైవర్లను హెచ్చరించారు,

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి



**ఖానాపూర్ రూరల్ 25 జనవరి (జనం సాక్షి):** ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ ఎంపీ ఓ చిక్యాల రత్నాకర్ రావు అన్నారు.శనివారం కొత్త పెట్ గ్రామపంచాయతీ లో ఓటర్ డే సందర్భంగా గ్రామంలోని విద్యార్థులతో,ఉపాధ్యాయుల తో యువకుల తో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కొత్త పెట్ ప్రభుత్వ స్కూల్ హెచ్ ఎమ్ మురళి,విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి**




**స్టేషన్ ఘన్పూర్, జనవరి 24 (జనం సాక్షి) :** నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా మాజీ ఉపముఖ్య మంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పని చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలు కుంట్ల శిరీష్ రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని క్యాంప్ కార్యాల యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జూలుకుంట్ల శిరీష్ రెడ్డి మాట్లాడుతూ కాలువ మరమ్మత్తులు, పంటపొలాలకు నిరంధించేందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన కృషి మరువ లేని ది అని అన్నారు. ఏడాదిలోనే 6 సార్లు ఇరిగేషన్ అధి కారులతో రివ్యూ చేసిన ఏకైక ఎమ్మెల్యే కడియం అని, కాల్వలో గలగల నీరు పారుతుంటే రైతుల మొహాల్లో ఆనందం చూస్తున్నామని అన్నారు. గత నాయకులు కాలువలను పట్టించుకున్న పాపాన పోలేదని, 1ఎల్, 2ఎల్, 3ఎల్,4ఎల్, 5ఎల్ కాలువల ద్వారా పంటలకు నీరు రావడం సంతోషంగా ఉందనిన్నారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఒక సంవత్సరంలోనే 750 కోట్ల నిధులు తీసుకు వచ్చిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరిదే అని అన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, అజయ్ రెడ్డి, కృష్ణమూర్తి, సింగపురం వెంకటయ్య, చింత ఎల్లయ్య,దైద ఎలిషన్, అనిల్, అశోక్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 25 (జనం సాక్షి) :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాలలో ర్యాలీ, మానవహారం, ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ముఖ్యఅతిథి గా ఆర్డిఓ డిఎస్ వెంకన్న హాజరైనారు.ఈ సందర్భంగా ఆర్డీవో వెంకన్న మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని తమ యొక్క ఓటు హక్కును ప్రతి ఎన్నికలలో ఓటు వేసి నిజమైన ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వాన్నిఏర్పాటు చేసు కోవడానికి ఓటు అనేది వజ్రాయుధంలా పనిచేస్తుందని తెలిపారు. పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులను ఉద్దేశించి భవిష్యత్తులో మీరే మంచి నాయకుడిగా ఎదగడానికి ఓటు హక్కు అనేది ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వ ర్లు, ఎలక్షన్ నాయబ్ తాసిల్దార్ సదానందం, బూత్ లెవల్ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్-2024 లో ఉత్తమ ర్యాంకు సాధనకు కృషి చేయండి

- **కమిషనర్ తో కలిసి స్వచ్ఛ సర్వేక్షన్ అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న మేయర్.**



**వరంగల్ ఎంజీఎం, జనవరి 25(జనంసాక్షి):** స్వచ్ఛ సర్వేక్షన్-2024 లో ఉత్తమ ర్యాంకు సాధనకు కృషి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.స్వచ్ఛ సర్వేక్షన్-2024 అవగాహన కార్యక్రమం లో భాగంగా శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో శానిటరీ ఇన్స్పెక్టర్ లు కమ్యూనిటీ ఆర్గనైజర్ లు జవాన్ లతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ లో నగరానికి ఉత్తమ ర్యాంకు సాధనకు చిత్తశుద్ధితో నిబద్ధతగా కృషి చేయాలని పోటీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం సూచించిన 13 (ఇండికేటర్స్) అంశాల పైన శానిటేషన్ సిబ్బందికి సమగ్ర అవగాహన అవసరం అని తడి పొడి చెత్తను వేరు చేసి అందించేలా ప్రజల్లో అవగాహన కలిగించాలని ఎక్కడికక్కడే కంపోస్టు యూనిట్ల ఏర్పాటు చేసి మెన్యూర్ తయారు చేయాలని నగరంలో ఇప్పటికే గుర్తించిన 136 గార్బేజ్ వర్నరబుల్ పాయింట్స్ నిర్వహణ పై సానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్ లు యాక్షన్ ప్లాన్ తో ముందుకెళ్లాలని డ్రైన్ క్లీనింగ్ ప్రక్రియ ప్రతి వారం ఒకసారి లోతు (డెప్త్)గా తీయాలని అందుకు సంబంధించిన ఫోటో లను పంపించాలని నగర పరిధిలో తక్కువ స్థలం లో తక్కువ ఖర్చు తో రెండు చిట్టి పార్కుల ఏర్పాటు కు ప్రణాళికలు సిద్ధం చేయాలని, పండగలు పూర్తి అయిన వెంటనే సంబంధిత బ్యానర్లను తొలగించాలని, ప్రధాన రహదారుల వెంట ప్రమాదాల నివారణ కు జీబ్రా క్రాసింగుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎస్ ఈ నీ ఆదేశించారు. చెత్తను సేకరణ అనంతరం తడి పొడి చెత్తను వేరుగా ట్రీట్ చేయాలని నగరం లో 22 డి ఆర్ సి సి లలో కొన్ని పనిచేయడం లేదని పొడి చెత్తను ఖచ్చితం గా డి ఆర్ సి సి లలోనే అందించేలా ఎస్ హెచ్ జీ లు చొరవ చూపాలని ప్రమాదకరం గా పరిణమించే హాస్పిటల్ వ్యర్థాల సేకరణ పగడ్బందీ గా జరగాలని ప్రజా మరుగుదొడ్ల నిర్వహణలో 15 ప్రధానమైన శుభ్రత అంశాలను నిర్వాహకులు అమలు చేసేలా చూడాలని నగరం లో మరమత్తులు చేపట్టాల్సిన మరుగు దొడ్ల జాబితా సిద్ధం చేసి అంచనాలు తయారుచేయాలని నగర పరిధిలో దెబ్బతిన్న డివైడర్లను గుర్తించి వాటి మరమ్మతులకు అంచనాలు సిద్ధం చేయాలని ఎస్ ఈ కి సూచించారు.సి ఎన్ డి వేస్ట్ కు సంబంధించి డివిజన్ లో ఒక్కో ప్రాంతాన్ని గుర్తించి, అక్కడి నుండి తరలింపు ప్రక్రియ చేపట్టేలా చూడాలని రెడ్యూస్ రీయుజ్ రీ సైకిల్ (ఆర్ ఆర్ ఆర్)విస్తృత ప్రచారం కల్పించాలని మేయర్ అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ లో ఎక్కువ మార్కులు పొందడానికి అవకాశం ఉన్న అంశాలను గుర్తించి వాటి అమలుకు కృషి చేయాలని ఇందుకు సంబంధించి వాస్తవ సమాచార సేకరణ కోసం డాక్యుమెంటేషన్ ఫోటోలు వీడియో లు అందజేయాలని హాస్పిటల్ వ్యర్థాల సేకరణ పై ప్రత్యేక దృష్టి సారించి సేకరణ ట్రీట్మెంట్ జరిగేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర హెచ్ ఓ రమేష్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పైస్ వేజ్ సీడ్స్ కంపెనీ వారి రాడార్ 41 రకం మిర్చి తో అత్యధిక దిగుబడి

- **అత్యధిక దిగుబడి తీసిన రైతు సబ్బాని బాబు**
- **అభినందించిన శీను బాబు**



**మహదేవపూర్ జనవరి 25 (జనంసాక్షి) :** స్పేస్ వేజ్ సీడ్స్ కంపెనీ వారి రాడార్ 41 అనే మిర్చి రకమును పండించి అత్యధిక దిగు బడితీసిన అంబటి పల్లి గ్రామానికి చెందిన సబ్బానిబాపు అనే రైతు మిర్చితోట దగ్గరికి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు వెళ్లి మిర్చి తోటను సందర్శించి స్పైస్ వెజ్ కంపెనీవారి రైతుకు ఇచ్చిన సీడ్స్ తో రైతుకు మిర్చి పంట అధిక దిగుబడి రావటంతో రైతును అభినందించి సన్మానించిన దుద్దీళ్లశ్రీను బాబు.ఆయన వేంట వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి. కటకం అశోక్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు. అంబటిపల్లి మాజీ సర్పంచ్ విలాస్ రావు. రైతులు పాల్గొనారు.